స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 64 | బుధవారం, 22 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 64 | SDAY, JULY 22, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## హైకోర్టులో హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం

- గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని సెక్యూరిటీ సూచన
- రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు ఆగ్రహం

2



## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్
- ఉత్సవానికి హాజరైన సిఎం సతీమణి

హైదరాబాద్, జులై21 (వార్త వేదిక సూర్య): బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి కూతురుతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని కూడా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. మిగతా 2లో..



## ప్రధాని నరేంద్ర మోడీ
# రాజీనామా చేయాలి

- మోడీ ఇంటి వద్ద కాంగ్రెస్ మెరుపు ధర్నా
- జంతర్‌మంతర్ ఆందోళనకారులపై లాఠీఛార్జ్‌కు నిరసన
- మోడీ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్
- రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల అరెస్ట్
- చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన
- ఉద్రిక్తత.. రాహుల్ ముక్కు నుంచి రక్తం
- దేశ యువత కోసం రాహుల్ పోరాటం
- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి పోస్ట్



న్యూఢిల్లీ, జులై21: భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. గూండాగిరి, నిరంకుశత్వం వద్దంటూ.. అణచివేత చర్యలు నడవవంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ధర్నా సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నిన్న యువతపై లాఠీచార్జ్‌కు బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చకు అంగీకరించలేదన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనం లేదని మిగతా 2లో..








## పిల్లలను రెచ్చగొట్టొద్దు

- నిందితులపై కఠిన చర్యలు తప్పవు
- నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ, జులై 21: నీట్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. పేపర్ లీక్ ఘోర పాపమని, ఇలాంటివి మళ్లీ జరగకూడదని వ్యాఖ్యానించారు. బాధ్యులకు కఠిన శిక్ష విధించాలని, ఇలాంటి లీక్‌లను నివారించడం జాతీయ బాధ్యత అని పేర్కొన్నారు. 'మంగళ్ మిలన' పేరిట మంగళవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ మేరకు ప్రధాని మాట్లాడారు. ఆయన మాట్లాడిన అంశాలను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరిగేలా విపక్షాలు సహకరించాలి. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు. కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉందని ప్రధాని సూచించారు. 'పిల్లలను రెచ్చగొట్టొద్దు. తప్పుడు మార్గంలోకి వెళ్లడం సులభం. కానీ తిరిగి సరైన మిగతా 2లో..

## ప్రతి నెలా
# తనిఖీ చేస్తా

- నెలలో ఒకరోజు సైట్‌లోనే బస చేస్తా
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్‌ను పరిశీలించిన సీఎం
- పనుల్లో జాప్యంపై తీవ్ర అసంతృప్తి
- అలసత్వం ప్రదర్శిస్తే సస్పెన్షన్ తప్పదని హెచ్చరిక
- పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం
- భూములు కోల్పోయిన రైతులకు వారం రోజుల్లో పట్టాలు
- కొడంగల్ అభివృద్ధి పనులపై కూడా సమీక్ష



హైదరాబాద్ ప్రతినిధి, జులై 21 (వార్తా వేదిక సూర్య): హకీంపేటలోని ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితిలో సహించబోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సొంత నియోజకవర్గం కొడంగల్ చేరుకున్న ముఖ్యమంత్రి, దుద్యాల మండలం హకీంపేటలో అభివృద్ధి పనులను పరిశీలించారు. 248 ఎకరాల్లో చేపడుతున్న మెడికల్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్‌రెడ్డి ఎడ్యుకేషన్ హబ్‌లోని ప్రతి ప్రాజెక్టు పనుల పురోగతిపై నెలవారీగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పనులను ప్రతీనెలా తనిఖీ చేస్తానని, నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని సీఎం స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహించిన వారిని సస్పెండ్ చేసేందుకు సైతం వెనకాడబోనని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టుల కింద భూముల కోల్పోయిన రైతులకు వచ్చే వారంలోగా ప్లాట్లు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. హకీంపేటలో నిర్మాణంలో ఉన్న ఎడ్యుకేషన్ హబ్ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం విస్తృతంగా పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, విద్యార్థుల హాస్టళ్లు, వెటర్నరీ కళాశాల, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, మిగతా 2లో..



## ఎల్‌నీనో సవాళ్లను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ

- వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలకు ముందస్తు ప్రణాళికలు
- థర్మల్ విద్యుత్ ఉత్పత్తి పెంపునకు భట్టి ఆదేశాలు
- ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం..
- సింగరేణి గనుల్లో క్షేత్రస్థాయి తనిఖీలకు డిప్యూటీ సీఎం సిద్ధం

2లో..

## కాళేశ్వరంపై ఇన్ని అబద్ధాలా?

- నీళ్లు కిందికి పోతున్నా పట్టింపు లేదా
- దేవాదుల విషయంలోనూ అదే ద్రోహం
- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- మీడియా సమావేశంలో బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపాటు




హైదరాబాద్, జులై 21 (వార్త వేదిక సూర్య): కాళేశ్వరం దగ్గర చిల్లర రాజకీయం చేయడంపై సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మరి దేవాదుల దగ్గర నీకు ఏం అడ్డమొచ్చిందని ప్రశ్నించారు. దేవాదుల విషయంలో నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీది ద్రోహమే అని మండిపడ్డారు. 2011లో మడేళ్లు దేవాదులను మలకు పడేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్‌ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు విడియాతో మాట్లాడుతూ.. ప్రతి బొట్టును ఒడిసి పట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. మాట్లాడితే తిట్లు, ఒట్లు తప్ప ఏవి లేదని మండిపడ్డారు. మొన్న రాములోరి విద కూడా ఒట్టు పెట్టిండు అని తెలిపారు. ఒట్ల విద ఉన్న శ్రద్ధ.. నీటి బొట్ల విద పెట్టాలని హితవుపలికారు. లేదంటే చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. నీళ్లు రాకున్నా.. కరెంటు లేకున్నా రేవంత్ రెడ్డిదే బాధ్యత అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. జూన్ 1 నుంచి నేటి వరకు మిగతా 2లో..

## దేవాదుల నుంచి 24గంటలు పంపింగ్

- 9 పంపింగ్ యూనిట్లు పూర్తి సామర్థ్యంతో ప్రారంభం
- ప్రజలకు నీటి భద్రతే ప్రభుత్వ లక్ష్యం... రాజకీయాలు కాదు
- కాళేశ్వరం కాంట్రాక్టర్ల నుంచి బీఆరఎస్‌కు రూ.1,400 కోట్లు
- కవిత ఆరోపణలకు హరీశ్ రావు సమాధానం చెప్పాలి
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్, జులై 21 (వార్త వేదిక సూర్య): దేవాదుల ఎత్తిపోతల పథకం కింద ఈ రాత్రి నుంచే 9 పంపింగ్ యనిట్లు 24 గంటల పాటు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో తనను కలిసిన మీడియాతో ఆయన చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల దేవాదుల ప్రాజెక్టుపై మంత్రుల బృందం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. గోదావరి నుంచి వీలైనంత ఎక్కువ నీటిని ఎత్తిపోసి, దేవాదుల పరిధిలోని 9 జిల్లాలకు చెందిన 22 రిజర్వాయర్లను నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను మిగతా 2లో..



## నలుగురు రైతులు చనిపోయినా బాధ్యత లేదా?

- వారికి కనీసం రూపాయి కూడా పరిహారంగా ఇవ్వరా
- కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన బిఆరఎస్ నేత కెటిఆర్
- పార్టీ తరపున ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల సాయం అందచేత

2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 63 బుధవారం 22 జులై, 2026

## దేవాదుల నుంచి 24గంటలు పంపింగ్

(మొదటి పేజీ తరువాయి)

దృష్టిలో పెట్టుకుని అధికారులు పంపులను గరిష్ట సామర్థ్యంతో నడపాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయ విమర్శలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆరఎస్ నేత హరీశ్ రావుపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. దేవాదుల ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేయడం మానేసి, కాళేశ్వరం ప్రాజెక్టులో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో మొదట రూపొందించిన షీట్ పైల్ ఫౌండేషన్ డిజైన్‌ను ఎందుకు మార్చి సెకెంట్ పైల్ ఫౌండేషన్ అమలు చేశారో హరీశ్ రావు వివరించాలని మంత్రి ప్రశ్నించారు. ఆ నిర్ణయం వల్లే ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు ఈ పరిస్థితికి చేరుకుందని అన్నారు. అలాగే, కాళేశ్వరం కాంట్రాక్టర్లు బీఆరఎస్‌కు రూ. 1,400 కోట్లు చెల్లించారని ఎమ్మెల్సీ కే. కవిత చేసిన ఆరోపణలపై హరీశ్ రావు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## హైకోర్టులో హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం

హైదరాబాద్, జులై21 (వార్త వేదిక సూర్య):

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు.కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నా యంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్న దని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇకడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ఉత్తర్వులను ధికరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది.

## తెలంగాణ ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేయాలి: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, జూలై 21 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఎలాంటి జాప్యం చేయకుం డా ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయాలు తీసు కోవాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వ కుంట్ల కవిత కోరారు. తెలంగాణ ఉద్యమకా రుల గుర్తింపు కమిటీ సమావేశానికి హాజరైన ఆమె, అమరజ్యోతి భవన్ ఆవరణలోని తెలం గాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం కమిటీకి సమగ్ర నివేదికను అందజేసి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గౌరవించేందుకు కమిటీ ఏర్పాటు చేయడం స్వాగతిం చదగ్గ నిర్ణయమని, అయితే ఉద్యమకారులకు న్యాయం చేసే ప్రక్రియలో ఆలస్యం జరగకూ డదన్నారు. కమిటీ కేవలం కాలయాపనకే పరిమితం అవుతుందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, ఆ భావనను తప్పని నిరూపిస్తూ నిర్ణీత గడువులో నివేదిక సమర్పించి ఉద్యమకారులకు ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల కోసం అమల్లో ఉన్న స్వతంత్రత సైనిక్ సమ్మాన్ యో జన, అలాగే హైదరాబాద్ లిబరేషన్ మూమెం ట్ కింద అమలవుతున్న నిబంధనలను అధ్య యనం చేసి, తెలంగాణ ఉద్యమకారులకు కూడా అదే తరహాలో పెన్షన్లు, సంక్షేమ పథ కాలు, కుటుంబాలకు ప్రయోజనాలు కల్పిం చే విధానాన్ని రూపొందించాలని కోరారు. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారితో పాటు జైలు శిక్ష అనుభవించినవారు, ఎఫ్ ఐఆర్‌లు, ఛార్జిషీట్లు నమోదైనవారు, హౌస్ అరెస్టులు ఎదుర్కొన్నవారు, పోలీసు దౌర్జన్యా లకు గురైనవారు, గాయపడినవారు, ఆస్తులు కోల్పోయినవారు, ఉద్యోగాలు కోల్పోయిన వారికి ప్రాధాన్యంగా గుర్తింపు ఇవ్వాలని సూ చించారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ ఉద్యమకా రులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించాలని, ఉద్యమకారుడు మరణిస్తే అతని కుటుంబ సభ్యులకు సంక్షేమ ప్రయోజనాలు అందేలా విధానాలు రూపొందించాలని తెలిపారు.

# ప్రధాని రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ప్రధాని మో దీ మౌనం వీడాలని, నీట్ అంశంపై సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ మార్చ్ సందర్భంగా ఢిల్లీ పోలీసులు విద్యార్థు లు, నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. వి ద్యార్థులపై అణచివేతకు వ్యతిరేకంగా రాహు ల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గే లతో పాటు కాంగ్రెస్ నాయకులు లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసం ముందు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో పవన్ ఖేరా, పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షులు అమరీందర్ సింగ్ రాజా వారింగ్, దీపేందర్ హుడా, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థు ల్ని బీజేపీ ప్రభుత్వం క్రూరంగా హింసించింద ని, కానీ బాధ్యత వహించడానికి, పార్లమెంట్ లో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ నేతల ధర్నాతో ఒక్కసా రిగా ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. రా హుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల ని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, కేంద్రమం త్రి జితేంద్ర సింగ్ కాంగ్రెస్ ధర్నా చేస్తున్న ప్రదేశానికి చేరుకుని రాహుల్ గాంధీతో చర్చి స్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆ ప్రాం తాన్ని వెంటనే ఖాళీ చేయాలని రాహుల్ గాం ధీకి నచ్చచెప్పేలా ప్రయత్నిస్తున్నారు. రాహుల్ తో పాటు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో చర్చించారు. మరోవైపు, కాంగ్రెస్ శ్రేణులు రా జీనామా చేయాలంటూ నినాదాలు చేస్తు న్నారు.

రాహుల్ సహా కాంగ్రెస్ నేతల అరెస్ట్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం ముందు ఆందోళన చేసిన రాహుల్ గాంధీ.. కాంగ్రెస్, మిత్రపక్షాల ఎంపీలను పోలీసులు మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. మందిర్ మార్గ్ పోలీసు స్టేషన్‌లో ఉన్న ఎంపీ లను



కలిసేందుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ వెళ్లారు. అయితే, పోలీసులు సోనియాగాంధీని లోపలికి అనుమతించలేదు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. సోమవారం జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహు ల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్, మిత్ర పక్షాల ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనలు ఉద్రిక్తతకు దారితీయటంతో పోలీసులు బలవంతంగా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాహుల్, ఖర్గే, ప్రియాంకలను అరెస్ట్ చేసి తరలించారు.

## దేశ యువత కోసం రాహుల్ పోరాటం: సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జులై 21 (వార్త వేదిక సూర్య):

యువత భవిష్యత్ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జీకి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ మద్దతుగా నిలిచారని చెప్పారు. యంగ్ ఇండియాకు కాంగ్రెస్ అండగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు.

## పిల్లలను రెచ్చగొట్టవద్దు

(మొదటి పేజీ తరువాయి)

మార్గంలోకి రావడం చాలా కష్టం. వారు సరైన మార్గంలో వెళ్లేలా చూసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశంలో ప్రధాన పోటీ పరీక్షల్లో ఒకటైన నీట్ మేలో నిర్వహించగా.. పేపర్ లీక్ ఆరోపణలతో జూన్‌లో మళ్లీ పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. సీబీఎసఈ 12వ తరగతిలో ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస ఎం) విధానంలోనూ లోపాలు వెలుగుచూశాయి. అలాగే మరికొన్ని లీకేజీ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'చలో పార్లమెంటు' తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఢిల్లీ రణరంగాన్ని తలపించింది. ఈ నేపథ్యంలోనే మోదీ స్పందన వచ్చింది.

# ప్రతి నెలా తనిఖీ చేస్తా: సిఎం

(మొదటి పేజీ తరువాయి)

పారామెడికల్ కళాశాలల నిర్మాణ పనులను స్వయంగా తనిఖీ చేసి పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులు ఆశించిన వేగంతో సాగకపోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎడ్యుకేషన్ హబ్‌లోని ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన నెలవారీ పురోగతి నివేదికను తనకు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెన్షన్‌కు కూడా వెనుకాడవద్దని స్పష్టం చేశారు. ఎడ్యుకేషన్ హబ్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్ల కేటాయింపులో జాప్యం జరగడంపై అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వారంలోగా లబ్ధిదారులకు ప్లాట్ల పట్టాలు అందజేయాలని ఆదేశించారు. పనుల పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని పేర్కొన్న సీఎం, ఇకపై ప్రతి నెలా నిర్మాణ పనులను స్వయంగా పరిశీలిస్తానని, అవసరమైతే ప్రతి నెల ఒక రోజు ఎడ్యుకేషన్ హబ్ ప్రాంగణంలోనే బస చేసి పనుల పురోగతిని సమీక్షిస్తానని ప్రకటించారు. అనంతరం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా మక్తల్–నారాయణపేట్–కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. ప్రాజెక్టు భూసేకరణలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, అవసరమైన సర్వేయర్ల నియామకం, బడ్జెట్ కేటాయింపుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తి చేసి, వెంటనే టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు కొడంగల్ ప్రాంత అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని ప్రభుత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేసింది.

భూ సేకరణ పూర్తి చేయాలి

మక్తల్–నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపుల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నింటినీ వర్క్ ఆర్డర్ ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సెప్టెంబర్ లోగా ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

# నలుగురు రైతులు చనిపోయినా బాధ్యత లేదా?

ఆదిలాబాద్, జులై21 (వార్త వేదిక సూర్య):



ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెచ్చిన ధాన్యం 30 రోజులు, 60 రోజులైనా కొనేటోడు దిక్కు లేదు.. సంచులు ఇచ్చేటోడు దిక్కులేదు. ఈ దిక్కు దివానం లేని ప్రభుత్వంలో అన్నదాతకు దిక్కులేని పరిస్థితి వస్తే ఆ పంటను కాపాడుకునే ఆ కొనుగోలు కేంద్రం దగ్గరే కాపు కాసి ఉన్నప్పుడు గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పంట కొనకపోవడం వల్ల గోడ కూలి ప్రాణాలు కోల్పోయిన నలుగురు రైతుల కుటుంబాలకు కేటీఆర్ ఆర్థిక సాయం అందించారు. మే 6న లక్షెట్టిపేట మండలంలో పంటలు కాపాడుకునేందుకు వెళ్లి మృత్యువాత పడిన నలుగురు రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నలుగురు రైతులు చనిపోతే వారికి న్యాయం చేయాలని మా బీఆరఎస్ నాయకులు జీవన్ రెడ్డి, దివాకర్ రావు 8 గంటలు ధర్నా చేసినా.. దున్నపోతు విద వాన పడ్డట్లు ప్రభుత్వం నుండి స్పందన రాలేదు. చివరికి ఏదో మొక్కుబడిగా ఒప్పుకున్నారు.. చూస్తాం.. చేస్తాం అని ఒప్పుకున్నరు.. కానీ ఈ రోజు వరకు దాదాపు 2 నెలలు గడిచిపోయినా స్పందన లేదు. కనీసం మానవత్వం అనే ఆలోచన కూడా లేదు. ఈ నలుగురు జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయిన తర్వాత నాకు దివాకర్‌రావు, జీవన్ రెడ్డి కలిసి ఫోన్ చేశారు. అన్నా పార్టీ తరపున మనమైనా ఏమన్నా చెప్పాలే.. ఎందుకంటే రైతులు ఇలా ఇబ్బంది పడుతున్నారు.. వారికి అండగా నిలబడాలన్నారు. ఆ రోజు మేం వరంగల్‌లో ఉన్నం.. రైతు సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నాం. అదే రోజు ఈ బాధాకరమైన సంఘటన జరిగింది. వెంటనే కేసీఆర్‌ను అడిగినం. మంచిర్యాల జిల్లాలో జరిగిన ఈ విషాదానికి పార్టీ తరపున తప్పకుండా మనం అండగా నిలబడదాం.. ఒక్కో రైతుకు రూ.5 లక్షలు వెంటనే ప్రకటించాలని కేసీఆర్ చెప్పారన్నారు. ఇవాళ శోకసంద్రంలో ఉన్న రైతు కుటుంబాలను నేను అడిగిన. ప్రభుత్వం నుంచి ఏమన్నా వచ్చిందా అమ్మా అని అడిగిన. రెండున్నర నెలలు అయిపోయింది.. మంచిర్యాలలో ఉన్నది కాంగ్రెస్ ఎమ్మెల్యే.. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. జరిగింది ఒక విషాదం.. ఏ రాజకీయ పరమైన హడావిడి లేదు.. ఏ ఆర్భాటం లేదు.. ఏ ఎన్నిక లేదు.. కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. నలుగురితో మాట్లాడుతుంటే ఒక్కొక్కరిది ఒక్కో బాధ. వాళ్లందరు చెప్పింది ఒక్కటే మాట.. ఇవాళ నలుగురు రైతులు చనిపోతే ఒక్క రైతుకు మాత్రమే రూ.5 లక్షలు వచ్చింది. అది కూడా ఎక్కడిది.. కేసీఆర్ పెట్టిన రైతు బీమా నుంచి రూ.5 లక్షలు ఇచ్చారు. కానీ మిగిలిన ముగ్గురికి రూ.5 లక్షలు కాదు కదా.. రూ.5 వేలు కాదు.. 5 పైసలు కూడా ప్రభుత్వం నుంచి సహాయం అందలేదని కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చేరకున్న కేటీఆర్ లక్షెట్టిపేట సవిపంలోని అంకతిపల్లిలోని వాసవీ ఫంక్షన్‌హాలుకు చేరుకుని రైతు సదస్సులో పాల్గొన్నారు.

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సవిక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బ్జడెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ట విద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## కాళేశ్వరంపై ఇన్ని అబద్ధాలా?

(మొదటి పేజీ తరువాయి)

సమ్మక్క బ్యారేజీ నుంచి 105 టీఎంసీల నీరు కిందకు పోయిందని తెలిపారు. నీళ్లన్నీ ఆంధ్రాకు తరలిపోయాయని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం 1.9 టీఎంసీలు మాత్రమే ఎత్తిందని చెప్పారు. నాలుగు రోజులకు ఒక టీఎంసీ ఎత్తవచ్చని.. 50 రోజులకు 12 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉందని తెలిపారు. కానీ కనీసం రెండు టీఎంసీలు కూడా ఎత్తలేదని విమర్శించారు. ఇది నేరపూరిత నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. నీ ప్రభుత్వానికి ఏం శిక్ష వేయాలో నువ్వే చెప్పు అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఇన్ని నీళ్లు ఉంటే ఎత్తవా అని మండిపడ్డారు. ఇదేనా రైతులపై నీకు ఉన్న చిత్తశుద్ధి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న దేవాదులను నిర్వహించే సత్తావికు లేదా అని అడిగారు. వి వైఫల్యం వల్ల వరంగల్ జిల్లా వ్యవసాయ సంక్షోభంలో మునిగిపోయిందని అన్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాలు ఆగమయ్యే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే అని ఆరోపించారు. 22 రిజర్వాయర్ల కెపాసిటీ 12 టీఎంసీలు అని.. ప్రతిరోజు పావు టీఎంసీ ఎత్తవచ్చని తెలిపారు. అంటే ఇప్పటికి 12 టీఎంసీలు ఎత్తిపోయవచ్చని పేర్కొన్నారు. మరెందుకు 22 రిజర్వాయర్లు నింపలేదని ప్రశ్నించారు. దేవాదుల నుంచి 105 టీఎంసీలు కిందకు తరలిపోయాయని తెలిపారు. ఈ రోజు కూడా దేవాదులలో 78 విటర్ల ఎత్తులో నది ప్రవహిస్తున్నదని పేర్కొన్నారు. 73 విటర్లు ఉంటే చాలు మోటార్లు నడుస్తాయని.. 78 విటర్లు ఉన్నప్పటికీ మోటార్లు నడిపించడం లేదని చెప్పారు. ఎందుకు నీళ్లు ఎత్తిపోయడం లేదని, ఏమిటీ నిర్లక్ష్యమని ప్రశ్నించారు. అతి తక్కువ వర్షపాతం పడిన జిల్లా వరంగల్ జిల్లా అని హరీశ్‌రావు తెలిపారు. రెయిన్‌ఫాల్ తక్కువ ఉంటే సమ్మక్క బ్యారేజీ నుంచి నీళ్లు ఎత్తడం లేదని పేర్కొన్నారు. ఎందుకు నీళ్లను కిందకు జారవిడుస్తున్నారని ప్రశ్నించారు. మేం ప్రెస్‌విట్ పెట్టగానే.. దేవాదులలో రెండు మోటార్లు స్టార్ట్ చేశారని తెలిపారు. మేం ప్రశ్నిస్తే తప్ప నీళ్లు ఎత్తిపోయారా అని నిలదీశారు. ప్రధాన ప్రతిపక్షంగా రైతుల పక్షాన బాధ్యతాయుత పోరాటం చేస్తున్నామని మండిపడ్డారు. దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు స్టార్ట్ చేసి సాగునీటిని అందిస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన మాటలు నమ్మి రైతులు నారుమడులు పోసుకున్నారని తెలిపారు. ఇప్పుడేమో నీళ్లు ఎత్తడం లేదని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ మాత్రం నీళ్లు ఇవ్వమని చెబుతున్నాడని అన్నారు. మంత్రులది ఒక మాట.. కలెక్టర్‌ది ఒక మాట ఉంటుందా అని మండిపడ్డారు. ప్రపంచమంతా నీళ్లను కాపాడుకుంటే.. విరు వృథా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాకాల ప్రాజెక్టు కింద 29వేల ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి అక్కడి రైతులు నాట్లు వేసుకున్నారని, రామప్ప కింద కూడా నాట్లు వేసుకున్నారని పేర్కొన్నారు. రామప్ప కింద 5500 ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. నిన్న పాకాల కింద తూములు మసేశారని పేర్కొన్నారు. నమ్మి నాట్లు వేసుకున్న రైతుల పరిస్థితి ఏంటి అని నిలదీశారు. మంత్రులది ఒక మాట.. కలె క్టర్‌ది ఒక మాట ఉంటుందా అని హరీశ్‌రావు మండిపడ్డారు. రామప్ప కింద తూములు మసేస్తే రైతుల పరిస్థితి ఏంటని నిలదీశారు. నీళ్లు ఎత్తకుండా కలెక్టర్ ఎందుకు తూములు మసేయమని చెప్పాడని ప్రశ్నించారు. మంత్రులు చెప్పింది తప్పయితే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్రాప్ హాలీడే ప్రకటించి, రైతులకు డబ్బులు ఇవ్వాలన్నారు.

# ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ

హైదరాబాద్, జూలై 21 (వార్తా వేదిక సూర్య):

ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న ఎల్‌నీనో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల నుంచి తెలంగాణ సంసిద్ధత వరకు రాష్ట్రస్థాయి అవగాహన సదస్సుకు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి హాజరైన ఆయన, అనంతరం ప్రజాభవన్‌లో ఇంధన శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎల్‌నీనో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి పేర్కొన్నారు. వేల కిలోమీటర్ల దూరంలోని పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల మార్పులు తెలంగాణలో వర్షపాతం, చెరువులు, సాగునీరు, తాగునీటి వనరులపై చూపే ప్రభావాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. కుటుంబం నుంచి గ్రామం, మండలం, జిల్లా స్థాయి వరకు ప్రజల్లో అవగాహన పెంచి ముందస్తు సంసిద్ధత కల్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తామని తెలిపారు. పశువులు, పక్షులు, అడవి జంతువులకు కూడా నీరు, మేత కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ఎల్‌నీనో ప్రభావంపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్ రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఉప ముఖ్యమంత్రి, పెరిగిన డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అమలు చేస్తున్నామని తెలిపారు. పగటి సమయంలో అందుబాటులో ఉండే సౌర విద్యుత్‌ను గరిష్ఠంగా వినియోగించి, రాత్రి అవసరాలకు థర్మల్ విద్యుత్‌ను సమర్థంగా వినియోగించడం ద్వారా గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడుతున్నామని చెప్పారు. ఎల్‌నీనో ప్రభావంతో వర్షాకాలంలో కూడా విద్యుత్ డిమాండ్ వేసవి స్థాయికి చేరిందని, వినియోగదారులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ప్రజాభవన్‌లో ఇంధన శాఖపై నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధించాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. జలవిద్యుత్ ఉత్పత్తిపై ఎల్‌నీనో ప్రభావం ఉండే అవకాశాల నేపథ్యంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచాలని సూచించారు. థర్మల్ కేంద్రాలకు నాణ్యమైన బొగ్గు నిరంతరాయంగా అందించేందుకు త్వరలోనే సింగరేణి గనుల్లో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, రవాణా వ్యవస్థను ప్రత్యక్షంగా సమీక్షిస్తానని ప్రకటించారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాతే వేగం పుంజుకున్నాయని భట్టి పేర్కొన్నారు. అవసరమైన పర్యావరణ అనుమతులు సాధించి నిర్ణీత కాలంలో యూనిట్లను ప్రారంభించడం వల్ల రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం జెన్‌కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,180 మెగావాట్లకు చేరిందని, 2025–26లో 27,908 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి రాష్ట్ర మొత్తం విద్యుత్ అవసరాల్లో 31 శాతం తీర్చగలిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఈ వాటాను 40 శాతానికి పెంచడమే లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ పాలనా వైఫల్యాల వల్ల బొగ్గు సరఫరా, నాణ్యత సమస్యలు ఎదురవుతున్నాయని ఆరోపించిన భట్టి, సింగరేణి విస్తరణకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రస్తుతం ఇబ్బందులు ఏర్పడ్డాయని విమర్శించారు. ఇకపై బొగ్గు సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి రాష్ట్రంలో ఎలాంటి విద్యుత్ కొరత తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.






## రంగారెడ్డి జిల్లా యోగా ఛాంపియన్షిప్‌లో పాలమాకుల యువకుడు నీళ్ళ శ్రీధర్ గౌడ్‌కు బంగారు పతకం

### విజేతను అభినందించిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జులై 21 (వార్త వేదిక సూర్య) :**

రంగారెడ్డి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామానికి చెందిన నీళ్ళ శ్రీధర్ గౌడ్ పురుషుల సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకంతో పాటు సర్టిఫికెట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా పాలమాకుల గ్రామ యోగా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా శిక్షకుడు కట్ట మల్లేష్ గౌడ్ నేతృత్వంలో బృందం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌ను కలిసి సన్మానించారు . పాలమాకుల గ్రామానికి జిల్లాలో గుర్తింపు తీసుకొచ్చిన కట్ట మల్లేష్ గౌడ్‌ను ఎమ్మెల్యే అభినందించి, ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల గ్రామ సర్పంచ్ కోటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ యాసారం ప్రవీణ్ గౌడ్, యోగా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యం వద్దు: ఎంఆర్వో బొమ్మ రాములు

**రాజేంద్రనగర్, జులై 21 ( వార్త వేదిక సూర్య ) :**




కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ మండల రెవిన్యూ అధికారి (ఎంఆర్వో) బొమ్మ రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా బొమ్మ రాములు మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించాలని, ప్రతి అర్హ ఓటరు వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ప్రజలు కూడా అవసరమైన పత్రాలతో సహకరించి తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, బీఎల్‌వోలు కీలుగు హేమలత, నాగమణి, అనిత, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో దారుణం

### పసిపాపను వదిలేసిన కర్కశులు.. మానవత్వానికి మచ్చ

**రాజేంద్రనగర్, జులై 21 ( వార్త వేదిక సూర్య ) :**





శంషాబాద్ మండలంలోని రాళ్ల గూడ ఇంద్రనగర్ రాజీవ్ గృహ సమీపంలో ఓ పసిపాపను గుర్తు తెలియని వ్య క్తులు వదిలేసిన హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పాప ఏడుపు విని అక్కడికి చేరుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పసికందును సురక్షితంగా తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పాపను అక్కడ వదిలేసిన వారి కోసం పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. నవమాసాలు మోసి జన్మనిచ్చిన బిడ్డను ఇలా నిర్దాక్షిణ్యంగా వదిలేయడం అమానవీయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సర్ 'ఫారాల భర్తీలో ఓటర్లకు సహాయం చేసిన అంబటి శ్రీనివాస్

**రాజేంద్రనగర్, జులై 21 ( వార్త వేదిక సూర్య ) :**



గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్లగడ్డ, అశోక్ విహార్, భగవాన్ దాస్ తదితర బస్తీల ఓటరు కేంద్రాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారి (బీఎల్‌ఓ)తో కలిసి దరఖాస్తు పత్రాలు నింపడంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అంబటి శ్రీనివాస్ సహాయం చేశారు. రేషన్ కార్డు రద్దవుతుందనే సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## జాతీయ రహదారుల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**భువనగిరి టౌన్ జూలై 21 వార్త వేదిక సూర్య**

జాతీయ రహదారుల పై ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి. శాంతి భద్రతల అధికారులు రవాణా రహదారి భవనాల జాతీయ రహదారుల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లకు.పోలీసు ఉన్నంత అధికారులకు రవణ రహదారుల భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో జాతీయ రహదారులపై ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు ప్రతినెల నిర్వహించాలని తెలిపారు కమిటీలు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలు బ్లాక్ స్పాట్లను గురించి రక్షణ చర్యలు చేపట్టాలని ఆంబులెన్స్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు ప్రమాదాలు జరిగిన వెంటనే శతకాతులను సమీపంలో ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రహదారి భద్రత పై వాహనదారులకు అవగాహన కల్పించాలని



తెలిపారు ఫోర్ వీలర్ వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని టూవీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం అనంతరం యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారుల ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు జిల్లాలోని పక్కాగా అమలు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కృత్తిక జిల్లా రవాణా శాఖ అధికారి నరేష్ ఆర్ అండ్ బి అధికారి సరిత తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ హాస్పిటల్ డెవలప్మెంట్ మరియు వైద్య సేవలపై సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి టౌన్ జూలై 21 వార్త వేదిక సూర్య**



భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జి జి హెచ్ నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ హెచ్ డి సి సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు.వైద్యులు మరియు సిబ్బంది అందుబాటు.అవసరమైన వైద్య పరికరాలు, ఔషధాల సరఫరా.పరిశుభ్రత. తాగునీటి సౌకర్యం. పారిశుద్ధ్యం.రోగులకు కల్పిస్తున్న వసతులు భవిష్యత్ అభివృద్ధి పనులు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా నాణ్యమైన సకాలంలో వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల అసంతృప్తి



### - పార్టీ కోసం పదేళ్లు శ్రమించిన వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి

**రాజేంద్రనగర్, జులై 21 ( వార్త వేదిక సూర్య ) :**

మణికొండ--నెక్కనాంపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశం అనంతరం విడుదల చేసిన ప్రకటనలో నెక్కనాంపూర్ డివిజన్ అధ్యక్షుడిగా మెరుగు జితేందర్ నియామకాన్ని స్వాగతిస్తూ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో మణికొండ డివిజన్ అధ్యక్ష నియామకంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలను పక్కనపెట్టి ఇటీవలే ఇతర పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తికి డివిజన్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం నిరాశ కలిగించిందని పేర్కొన్నారు.

పార్టీ పదవులు కనీసం మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో సేవలందిస్తున్న వారికే ఇస్తామని ప్రకటించిన నిబంధన మణికొండ విషయంలో ఎందుకు అమలు కాలేదో పార్టీ నాయకత్వం స్పష్టం చేయాలని కోరారు. తమకు కొత్తగా పార్టీలో చేరిన నాయకులపై ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్ కార్యకర్తల సేవలకు గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం పదేళ్లుగా పోరాడిన తమ సేవలకు విలువ లేదా? తమ ఆత్మగౌరవానికి స్థానం లేదా? అని ప్రశ్నించారు.ఈ అంశాన్ని పార్టీ అధిష్టానం పునఃపరిశీలించి, కాంగ్రెస్ కోసం దీర్ఘకాలంగా శ్రమించిన సీనియర్ కార్యకర్తలకు న్యాయం చేయాలని మణికొండ, నెక్కనాంపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా కోరారు. ఈ సమావేశంలో జితేందర్, కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, యాలాల నరేష్, పురుషోత్తం, మల్లేష్, అహ్మద్ షా ఖాన్, సావిత్రి, మహేష్ రెడ్డి, వాసిరెడ్డి నరేష్, షేక్ హాజీ, కుమార్, అఖిల్, రమేష్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, రాము, శివ రెడ్డి, శరత్, శ్రవణ్, జగన్, పవన్, ఇమ్రాన్, జలాల్ భాయ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడికి ఓటు.. ప్రతి ఓటుకు గుర్తింపు - రాజేష్

**సికింద్రాబాద్, జూలై 21(వార్త వేదిక సూర్య)**



ప్రతి అర్హుడికి ఓటు.. ప్రతి ఓటుకు గుర్తింపు అని రాజేష్ అన్నారు. మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆఫీసర్ ఎఆర్ఓ మల్లికార్జున్, మోహన్, బిఎల్ఓ పద్మావతి, జల నితీష్, అజర్, మజర్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా వట్టేలా మల్లేష్ యాదవ్



**మహేశ్వరం, జూలై 21:వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మాన్సన్‌పల్లి మాజీ సర్పంచ్ వట్టేలా మల్లేష్ యాదవ్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా చేపట్టిన మండల స్థాయి నియామకాలలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న వట్టేలా మల్లేష్ యాదవ్ మండల పరిధిలో పార్టీ సంస్థాగత వ్యవహారాల సమన్వయం, గ్రామ, బూత్ స్థాయి కమిటీల బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల అమలు, కార్యకర్తల సమన్వయం వంటి బాధ్యతలను నిర్వహించనున్నారు. మండల స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వట్టేలా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. బూత్ స్థాయి కమిటీలను చురుకుగా తీర్చిదిద్దడం, పార్టీ నాయకత్వంతో సమన్వయం కొనసాగిస్తూ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు.నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు పి. మహేశ్ కుమార్ గౌడ్, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నూతన అధ్యక్షుడి నియామకాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టేలా మల్లేష్ యాదవ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి, బీసీ సెల్ కోఆర్డినేటర్ బొల్లు కుమార్, మాజీ ఎంపీపీ అందే నాయక్, వత్తుల రఘుపతి, వర్కల యాదగిరి, రాఘవేందర్ రెడ్డి, సుభాన్‌పూర్ సర్పంచ్ మల్లేష్ ముదిరాజ్, కూన యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహ యాదవ్, మంత్రి బాల్‌రాజ్, సంధ్యా నాయక్, శ్రీశైలం, గణేష్, ఏర్పుల గణేష్, శీను, చంద్రమోహన్, ప్రభు నాయక్, ఆకాష్, వినేయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నేతల అరెస్టును ఖండించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**భువనగిరి టౌన్ జూలై 21 వార్త వేదిక సూర్య**

ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్య.నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీ స్పందించాలని డిమాండ్ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు నీట్ పేపర్ లీక్ వ్యవహారం పై నిరసన వ్యక్తం చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నేతలను అరెస్టు చేయడాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఖండించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను అణచివేయడం కేంద్ర ప్రభుత్వ విధానంగా మారిందని ఆయన విమర్శించారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికైనా స్పందించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

పేపర్ లీక్ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని, నిరసన తెలిపిన యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, యువతకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

**భువనగిరి టౌన్ జూలై 21 వార్త వేదిక సూర్య**

భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు,జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇంటి ముందు శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్,గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ ఇతర,ముఖ్య నేతల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా...అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి.

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్ ఘటనపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి..



## దేవాలయాల అభివృద్ధి, బోనాల నిర్వహణకు ప్రత్యేక నిధులు

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్


**సికింద్రాబాద్, జూలై 21(వార్త వేదిక సూర్య)**

ఆలయాల అభివృద్ధి, బోనాల వైభవానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందాని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ సూచనల మేరకు సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ అమ్మవారి దేవాలయాల నిర్వాహకులు బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం అందించే ప్రత్యేక నిధుల మంజూరు కోసం వెంటనే దరఖాస్తులు సమర్పించాలని మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ మాట్లాడుతూ...దరఖాస్తుతో పాటు ఆలయ లెటర్‌హెడ్, ఆలయం తాజా ఫోటో, ప్రెసిడెంట్ లేదా సెక్రటరీ ఆధార్ కార్డు జిరాక్స్, ఆలయ బ్యాంకు ఖాతా వివరాలు, గతంలో పొందిన నిధుల వినియోగానికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్, రెండు రెవెన్యూ స్టాంపులు, అలాగే గత సంవత్సరం పొందిన చెక్కు జిరాక్స్ కాపీని తప్పనిసరిగా జత చేయాలని సూచించారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయం

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

**సికింద్రాబాద్, జూలై 21(వార్త వేదిక సూర్య)**



ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయమని బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ సూచనల మేరకు డివిజన్ పరిధిలోని అంబర్ నగర్ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్య పై బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పర్యటించారు. అనంతరం బస్తీవాసులతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రజలు నాయకుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింతకింది మల్లేష్, సిహెచ్ సాయి, కిరణ్ కృష్ణమాచారి, రాజేశ్వరి, పావని, రాజమణి, షబానా, లక్ష్మీ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలి: మండల డిప్యూటీ రెవిన్యూ అధికారి నవత

**రాజేంద్రనగర్, జులై 21 ( వార్త వేదిక సూర్య ) :**

మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలి పురంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని మండల రెవెన్యూ డిప్యూటీ అధికారి నవత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీవాణి, సూపర్‌వైజర్ సాంబరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల రెవిన్యూ డిప్యూటీ అధికారి నవత మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు లేదా సవరణలు ఉంటే సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొల్ల వెంకటేష్, కాశీగారి యాదగిరి, మహిపాల్, దొంత రాజు, వై. సత్యనారాయణ, ఉదయ్ కుమార్, బీఎల్‌వోలు తిరుపతమ్మ, యశోద, భారతి, వెంకటేశ్వరమ్మ, సునీత, నర్సింహా, అలాగే ప్రకాశ్ పాల్గొన్నారు.



## సేవతో శిఖరాగ్రానికి...

### డాక్టర్ కీర్తన యాదవ్‌కు జాతీయ గౌరవం

### భారత వైద్యుల సంఘం జాతీయ సామాజిక సేవా పురస్కారం అందుకున్న తెలంగాణ యువ వైద్యురాలు

కూకట్‌పల్లి, జూలై 21 (వార్త వేదిక సూర్య) :

వైద్య సేవలను ప్రజాసేవతో మేళవించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన తెలంగాణ యువ వైద్యురాలు డాక్టర్ ఎన్. కీర్తన యాదవ్ ప్రతిష్ఠాత్మక భారత వైద్యుల సంఘం (ఐఎంఏ) జాతీయ సామాజిక సేవా పురస్కారం అందుకొని రాష్ట్రానికి అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. చిన్న వయసులోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పురస్కారాన్ని అందుకోవడం ఆమె సేవలకు లభించిన విశిష్ట గౌరవంగా నిలిచింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది నామినేషన్లను పరిశీలించిన అనంతరం, సామాజిక సేవలో విశేష కృషి చేసిన కేవలం 25 మంది వైద్యులను మాత్రమే ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కో వైద్యుడికి మాత్రమే అవకాశం లభించగా, తెలంగాణ నుంచి డాక్టర్ కీర్తన యాదవ్ ఎంపిక కావడం రాష్ట్ర వైద్య రంగానికి గర్వకారణంగా నిలిచింది. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ఆమె ఈ గౌరవాన్ని అందుకున్నారు. దేశ నలుమూలల నుంచి ఎంపికైన ప్రముఖ వైద్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన యాదవ్ సేవలను భారత వైద్యుల సంఘం ప్రత్యేకంగా ప్రశంసించింది. ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాలలో మత్తుమందు వైద్య విభాగం (అనస్థీషియాలజీ)లో సహాయ ఆచార్యురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కీర్తన యాదవ్, మరోవైపు డాక్టర్ నారి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకురాలిగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ఉచిత వైద్య శిబిరాలు, ప్రాణరక్షణకు ఉపయోగపడే గుండె-శ్వాస పునరుద్ధరణ (సీపీఆర్) శిక్షణ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, యువతలో ఆరోగ్య చైతన్యం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య సహాయం వంటి కార్యక్రమాల ద్వారా వేలాది మందికి చేరువయ్యారు. వైద్య సేవను ఆసుపత్రి గోడలకే పరిమితం చేయకుండా, సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ కీర్తన యాదవ్‌కు ఈ జాతీయ పురస్కారం దక్కడం ఆమె సేవలకు దేశస్థాయిలో లభించిన గుర్తింపుగా వైద్య రంగ ప్రముఖులు పేర్కొంటున్నారు.

వైద్య వృత్తిలో నిబద్ధత, సామాజిక సేవలో అంకితభావం, ప్రజల పట్ల బాధ్యత కలిసివస్తే ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చో డాక్టర్ కీర్తన యాదవ్ మరోసారి నిరూపించారు. ఆమె సాధించిన ఈ గౌరవం తెలంగాణకే కాకుండా యువ వైద్యులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని వైద్య, సామాజిక వర్గాలు అభినందిస్తున్నాయి.

## మెట్టు సాయికుమార్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి జూలై 21 (వార్త వేదిక సూర్య)




"తెలంగాణ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్" మెట్టు సాయి కుమార్ జన్మదిన శుభసందర్భంగా "బోయి గూడ అఫూ పుర"లోని వారి నివాసం వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలో పాల్గొన్న "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారి శశిధర్ గారు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించటం, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్టు సాయి కుమార్ గారికి భగవంతుడి ఆశీశులు ఎల్లప్పుడు ఉండాలని, ఆ భగవంతుడి ఆశీర్వాదంతో నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ఇల్లాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, యువకులు,అభిమానులు మరియు టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు..

## యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి

### : ఎంజీయూ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్

నల్గొండ టౌన్ జూలై 21 వార్త వేదిక సూర్య



నల్గొండ జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో కొనసాగుతున్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల వల్ల విద్యార్థులపై అధిక ఫీజుల భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ మోడ్‌లోకి తీసుకువచ్చి అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను ప్రభుత్వం అలచలేదు ఆ ఆలోచన వస్తే ప్రభుత్వాన్ని తారుమారు చేసే శక్తి విద్యార్థుల్లోకానికి ఉంటుంది.

# ఎలాంటి అనుమతులు లేని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌ను సీజ్ చేయాలి

### రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ డీఈవో శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

### టిఎన్ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవీందర్ చౌహాన్

మహేశ్వరం జులై 21 వార్త వేదిక సూర్య



మహేశ్వరం గేట్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య పాఠశాల కు పర్మిషన్ లేదు అయినా యదేచ్ఛగా కార్పొరేట్ విద్యాసంస్థలు దర్జాగా నడిపిస్తూ ఈ పర్మిషన్ లేని కార్పొరేట్ విద్యా సంస్థలకు వెంటనే ఉన్నత అధికారులు సీజ్ చేయాలని టిఎన్ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవీందర్ చౌహాన్ కోరారు. జివో నంబర్ 29 ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం, 1982 ప్రకారం ఉన్నత విద్యా సంస్థల (హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ) స్థాపన, గుర్తింపు, పరిపాలన మరియు నియంత్రణకు సంబంధించి జారీ చేయబడ్డ నియమాలు రాష్ట్ర విభజన తరువాత ఇవి అవసరమైన మేరకు తెలంగాణలో కూడా వర్తించే చట్టపరమైన ఆధారాల్లో ఒకటిగా పరిగణించబడుతున్నాయి. విద్యా సంస్థలకు ప్రభుత్వ అనుమతి (పర్మిషన్) గుర్తింపు (రికగ్నిషన్) పొందే విధానం. మౌలిక సదు పాయాలు, భవనం, తరగతి గదులు, ల్యాబ్‌లు, గ్రంథాలయం వంటి కనీస ప్రమాణాలు. బోధనా సిబ్బంది అర్హతలు నియామ కాలకు సంబంధించిన నిబంధనలు. విద్యాసంస్థల నిర్వహణ, పర్యవేక్షణ ప్రభుత్వ నియంత్రణకు సం బంధించిన నియమాలు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై గుర్తింపు రద్దు లేదా ఇతర చర్యలు తీసుకునే అధికారాలు. తగిన చర్యలు తీసుకోవాలి

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలుఅల్కా లాంబా ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి

మహేశ్వరం జులై 21 వార్త వేదికసూర్య



ఈ పార్లమెంటు సమావేశంలోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలుఅల్కా లాంబా,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలుఅల్కా లాంబా అధ్యక్షతన జరుగుతున్న చలో ఢిల్లీ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు పెట్టకుండా మహిళలకు 33 శాతం బిల్లు పార్లమెంట్లో అమలు చేసి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే అంతవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వం అన్ని కుట్రలు చేసిన ఎంతమందిని అరెస్టు చేసిన భయపడేది లేదని వారు అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే అంతవరకు ఉద్యమం ఉధృతం చేస్తూ పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ పేరుతో కుట్రలు చేస్తుందని మహిళా రిజర్వేషన్లు చేయకుండా అడ్డుకుంటుందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

# ప్రజాధనాన్ని దోచుకోవడమే తప్ప అభివృద్ధి శూన్యం



### బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, జూలై 21 (వార్త వేదిక సూర్య) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ లో ప్రజా సమస్యలపై ఎల్లమ్మబండ హనుమాన్ టెంపుల్ నుండి ఎన్టీఆర్ నగర్ కాలనీ మీదుగా జయశంకర్ కాలనీ వరకు ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు చిన్నగాలొల్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర లో బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, కేశవరావు, రామరాజు, స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డ్రైనేజ్, మంచినీటి, శానిటేషన్ సమస్యలు నిత్యం ఏర్పడుతున్న సంబంధిత అధికారులు సిబ్బంది పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇట్టి సమస్యలతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురివుతున్న మాజీ కార్పొరేటర్ పట్టించుకోకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప అభివృద్ధి శూన్యం అని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయడంలో ఉన్న ఆలోచన ప్రజల మీద ప్రజా సమస్యల మీద ఏ ఒక్కరోజు చూపియ్యలేదన్నారు. ఇప్పటికైనా వెంటనే జిహెచ్ఎంసి, ఆరోగ్య సిబ్బంది స్పందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు మని భూషణ్, వెంకట స్వామి రెడ్డి, రఘు అనిత, నరసింహచారి, జ్యోతి, సురేష్, శ్రీనివాస్, భరత్, శ్రీను, ప్రకాష్‌తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం



### ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అండగా నిలవాలి

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 21 (వార్త వేదిక సూర్య) :

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క నాయకుడు, బీఎల్ఏలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సందేహాలను నివృత్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం చందానగర్, మియాపూర్, హాఫీజ్‌పేట్ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు)తో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలు, ఎదురవుతున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు సక్రమంగా నమోదు కావడంతో పాటు, ఎవరి ఓటు కూడా అనవసరంగా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గడువు ముగిసేలోపు ప్రజలకు అవసరమైన సహాయం అందించి, వారి దరఖాస్తుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయించాలని సూచించారు. ముఖ్యంగా రెండు ప్రాంతాల్లో ఓటు నమోదై ఉన్నవారికి సరైన అవగాహన కల్పించి, ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన దరఖాస్తులు నింపే విధానాన్ని వివరించాలని తెలిపారు. ఎలాంటి అయోమయం లేకుండా, సరైన మార్గదర్శకత్వంతో వారి సమస్యలను పరిష్కరించాలని బీఎల్ఏలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం చాలా మంది ప్రజలు అవగాహన లేకపోవడం వల్ల దరఖాస్తులు ఎలా నింపాలి, ఏ పత్రాలు సమర్పించాలి, ఎలాంటి మార్పులు చేయించుకోవాలి వంటి విషయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాంటి వారికి ఓర్పుతో వివరాలు తెలియజేసి, అవసరమైన సహాయం అందించడం బీఎల్ఏలు, బీఎల్ఓల బాధ్యత అని చెప్పారు. "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి ఓటు రక్షించబడాలి. ఒక్క ఓటు కూడా కోల్పోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి" అని ఆయన అన్నారు. ప్రజలు కూడా దీనిని సామాజిక బాధ్యతగా భావించి కొంత సమయాన్ని కేటాయించి తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటేనని, అందువల్ల ప్రతి పౌరుడు తన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ ప్రతి ఇంటికీ చేరుకుని ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అవసరమైన వారికి దరఖాస్తులు నింపడంలో సహకరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో చందానగర్, మియాపూర్, హాఫీజ్‌పేట్ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఏలు పాల్గొని ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.







## చిలుకూరు బాలాజీ దేవాలయంలో గండిపేట జలాశయంలో వరుణ జపం

మొయినాబాద్ మున్సిపాలిటీ జులై 21 (వార్త వేదిక సూర్య)

తెలంగాణలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి, రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ (మంగళవారం) ఉదయం 8.30 గంటల నుండి 11.00 గంటల వరకు చిలుకూరు బాలాజీ దేవాలయం ఆధ్వర్యంలో ఉస్మాన్‌సాగర్ (గండిపేట) జలాశయంలో వరుణ జపం నిర్వహించబడుతుంది. చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ సి.ఎస్. లక్ష్మీనరసింహన్ నేతృత్వంలో ఆలయ అర్చకులు, వేదపండితులు నడుములోతు నీటిలో నిలబడి ఈ వైదిక అనుష్ఠానాన్ని నిర్వహిస్తారు. వేదభవనంకు చెందిన డా. వి. శ్రీరామ ఘనపాటి నాయకత్వంలో ఋత్వికులు తైత్తిరీయ సంహితలోని వరుణ జప మంత్రాలను సంప్రదాయబద్ధంగా 108 సార్లు పారాయణం చేస్తారు. శ్రీ చిలుకూరు బాలాజీ అనుగ్రహంతో వరుణదేవుడు, ఇంద్రదేవుడు ప్రసన్నులై సమృద్ధిగా వర్షాలు కురిపించాలని ఈ మహా ప్రార్థన నిర్వహించబడుతోంది. ఈ వరుణ జపం ద్వారా రాష్ట్రంలోని చెరువులు, నదులు, జలాశయాలు నిండిపోవాలని, ఎండిపోతున్న పంటలు పునరుజ్జీవం పొందాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని, సమాజ శ్రేయస్సు చేకూరాలని ఆలయ అర్చకులు అన్నారు

## పేపర్ లికేజ్ కీ బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలి

### సీపీఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

కూకట్ పల్లి జూలై 21 (వార్త వేదిక సూర్య) :



కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ లోని శ్రీ శ్రీ నగర్ లో పేపర్ లీకేజ్ నివారించాలని జంతర్ మంతర్ లో నిరుద్యోగులు చేస్తున్న నిరసన కారులపై లాఠీచార్జిలతో, డియర్ గ్యాస్ తో నిరుద్యోగులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని నిరసిస్తూ మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం రోజురోజుకు చచ్చిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యహితంగా శాంతియుతంగా నిరసన దీక్షలు చేస్తుంటే ఎక్కడ చూసినా దాడులు ఒకపక్క పేపర్ లీకేజీలు, ఒకపక్క అవినీతి, మరోపక్క ఆర్థిక సంక్షోభం, మరోపక్క ఇథనల్ గ్యాస్ దోపిడీ, ప్రతి పక్ష పార్టీ ల ఎంపీ లను కోనేయ్యడం, ఓ పక్క, దేశాన్ని ఆదాని, అంబానీ కీ తాకట్టు పెట్టి దేశాన్ని లూటి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశం లో పేపర్ లికేజ్ లు నివారించాలి. బాధ్యత గా కేంద్ర మంత్రి రాజీనామా చెయ్యాలని నిరుద్యోగులు నిరసన చేస్తుంటే కేంద్ర బలగాలు విచక్షణ రహితంగ వారి పై దాడి చెయ్యడం బాధాకరం అని, ఈ ఘటన ను సీపీఎం పార్టీ తీవ్రంగ ఖండిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైపాల్యాలనను దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలు తొందర్లో బుద్ధి చెప్పుతారని కేంద్ర ప్రభుత్వం ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఏ. విజయ, యాదమ్మ, సువర్ణ, మల్లేష్, మహేష్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు చేయడమే ధ్యేయం

### బిఆర్ఎస్ నాయుకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 21(వార్త వేదిక సూర్య)



ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు చేయడమే ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని బిఎల్ఓ అఖిల తో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ అవగాహన పోస్టర్లను అతికించారు. అలాగే కాలనీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలను సందర్శించి ఓటరు గుర్తింపు కార్డు వివరాలను ధృవీకరించారు. కొత్త ఓటరు నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, ఇతర ఎన్నికల సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి అర్హ పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవడంతో పాటు వివరాలను సరిచూసుకోవాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని ఆమె పేర్కొన్నారు.




## స్వంత భవనాన్ని ఏర్పాటు చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కత్తుల లింగస్వామి

నల్లగొండ బ్యూరో, జులై 21 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ లోని తెలంగాణ షెడ్యూల కులాల బాలుర వసతి గృహం(ఏ)కు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కత్తుల లింగస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నాడు బాలుర వసతి గృహాన్ని సందర్శించి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. బాలుర హాస్టల్స్ విద్యార్థులు అద్దె భవనాలలో ఉంటూ ప్రభుత్వం నెలకు వేల వేల రూపాయలు కిరాయి చెల్లిస్తూన్నా బిల్డింగ్ యజమాన్యం మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారని కరెంటు, ఫ్యాన్లు, లైట్లు కిటికీలు, తలుపులు చెడిపోయినప్పుడు వెంటనే పనులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహము (ఏ) కు స్వంత భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాలుగు జతల స్కూలు యూనిఫామ్స్, బెడ్ షీట్స్, బ్లాంకెట్స్, బ్యాగ్, షూస్ వెంటనే అందించాలని మెనూ ప్రకారం విద్యార్థులకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న మెయింటెనెన్స్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు మన్నెం బిక్షం నాయకులు అంజయ్య, రాములు, మధు, సంధ్యారాణి, నాగమణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యూనిట్ స్థాయి ఎన్నికలు

నల్లగొండ బ్యూరో, జులై 21 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్రస్థాయి ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటనమస్) నల్గొండ లో యూనిట్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా, కళాశాలకు చెందిన ప్రొఫెసర్ టి. అరవింద ప్రెసిడెంట్ గా మరియు ఈ.రాంరెడ్డి సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల దేవరకొండలో డాక్టర్ ఎస్ రాజారామ్ ప్రెసిడెంట్ గా హాలియా డిగ్రీ కళాశాలకు సంబంధించి డాక్టర్ ఎండి హసేన ప్రెసిడెంట్ గా, సెక్రటరీగా డాక్టర్ జి యాదగిరి , కేఎన్ఎం డిగ్రీ కళాశాల మిర్యాలగూడ కు సంబంధించి ప్రెసిడెంటుగా భీమార్జున్ రెడ్డి సెక్రటరీగా డాక్టర్ బి రవీందర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకరేకల్ సంబంధించి ప్రెసిడెంట్ గా కె ప్రవీణ్ రెడ్డి, సెక్రటరీగా కే హరిత, నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్గొండ కు సంబంధించి, ప్రెసిడెంట్ గా కె. శివరాణి, సెక్రటరీగా ఎం వెంకట్రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటకు సంబంధించి ప్రెసిడెంట్ గా డాక్టర్ ఎన్ ఎల్ నీలిమ సెక్రటరీగా డాక్టర్ రవీందర్రావు ఎంపిక కావడం జరిగింది. అన్ని కళాశాలలకు చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తో పాటు గెలిచిన అభ్యర్థులు అందరూ టి జి సి జి టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ప్యానల్ కు చెందినవారు. కావడం పట్ల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్ రాజారామ్ అభినందనలు తెలియజేశారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

### రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం


గట్టుప్పల.జులై21.వార్త వేదిక సూర్య:

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రైతులు,కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో చేయాలని, జస్టిస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. మూడోసారి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన మండిపడ్డారు. రైతులకు నష్టం చేసే నల్లచట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుక వచ్చిందన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అన్ని కార్మిక సంఘాలు నిర్వహించగా 30 కోట్ల మంది కార్మికులు సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా సిఐటియు - రైతు- వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు వివిధ రూపాలలో తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, మండల నాయకులు కర్నాటి సుధాకర్, పడసబోయిన యాదగిరి, కర్నాటి వెంకటేశం, రావుల నరసింహ, వల్లూరి శ్రీశైలం, పెదగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, మల్గే శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి...

మహబూబ్‌నగర్, జూలై 21 (వార్త వేదిక సూర్య ):



ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన ఆయన, రాష్ట్రంలో వెనుకబడి ఉన్న జిల్లాలు ప్రత్యేక దృష్టి సారించి డిజిటలైజేషన్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాల వారీగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షించిన సుదర్శన్ రెడ్డి, వారంలోగా అన్ని జిల్లాలు 90 శాతం పురోగతిని సాధించాలని, అనంతరం వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారంలో ఆధార్ నంబర్ నమోదు చేయడం కేవలం ఐచ్ఛికమేనని, అది తప్పనిసరి కాదని స్పష్టం చేశారు. ప్రక్రియ పూర్తయ్యే వరకు కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ దమనకాండను ఖండిస్తున్నాం



### నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.

నల్లగొండ బ్యూరో, జులై 21 (వార్తా వేదిక సూర్య )

విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ దమనకాండను ఖండిస్తున్నామని సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జి. మోహన్ అన్నారు. నీట్ పరీక్షల లీకేజ్ పై సమగ్రమైన విచారణ జరిపి ఈ లీకేజీ కి బాధ్యులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రసాద్ రాజీనామా చేయాలని విద్యార్థులు,యువత,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ దేశ పార్లమెంటు ముట్టడికి బయలుదేరిన క్రమంలో కేంద్ర ప్రభుత్వం పాశవికంగా, ఆటవికంగా విద్యార్థులపై,విద్యార్థుల తల్లిదండ్రులపై యువతపై దాడులు చేయడం జరిగింది. ఈ దుశ్చర్యను నిరసిస్తూ మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ జిల్లా న్యాయస్థానం ప్రధాన ద్వారం ఎదుట న్యాయవాదులు నల్ల బ్యానర్ తో నిరసన వ్యక్తం చేసి ఈ దేశ యువత విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మల్లెపెల్లి ఆదిరెడ్డి,జి.మోహన్ మాట్లాడుతూ..నీట్ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనడం ఏమైనా అన్యాయమైన డిమాండా.! అన్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీ జరగడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. ఈ ఘటన దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిందని, పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని, ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ లీకేజీ వ్యవహారంపై న్యాయమైన డిమాండ్లతో గత కొన్ని రోజులుగా దఫాలు, దఫాలుగా ప్రజాస్వామ్యబద్ధంగా భిన్న రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి పరిష్కారం రాని సందర్భంలోనే పార్లమెంట్ ముట్టడికి శాంతియుతంగా బయలుదేరడం జరిగిందన్నారు. ఆ సందర్భంలో విద్యార్థులు,యువత,వారి తల్లిదండ్రులపై పోలీసులు లాటిఛార్జ్ చేయడం,తలలు పగిలేలా కొట్టడం,అడ్డుకోవడం, అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజల గొంతును వినాల్సిన ప్రభుత్వం,నిరసన తెలిపే హక్కును అణచివేయడానికి ప్రయత్నించడం ఆందోళనకర పరిణామమని అన్నారు. సీనియర్ న్యాయవాదులు జి వెంకటేశ్వర్లు,అనంతుల శంకరయ్య,ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, శాంతియుత నిరసన తెలిపే పౌరుల హక్కులను గౌరవించాల్సిన బాధ్యత కలిగి ఉండాలని న్యాయవాదులు అన్నారు. యువత విద్యార్థులు లేవనెత్తిన న్యాయమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, సంబంధిత కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయకుండా,బాధ్యులపై చర్యలు తీసుకోకుండా,నిరసనకారులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని అభిప్రాయపడ్డారు. గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు వివిధ ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం వారి ఆందోళనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని వారు విమర్శించారు. సమస్యను పరిష్కరించడానికి చొరవ చూపకుండా, ఉద్యమాలను అణచివేయాలనే ధోరణి అవలంబించడం దేశంలో మరింత ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు.

మరొక సీనియర్ న్యాయవాది దర్శనం నరసింహ మాట్లాడుతూ నీట్ పరీక్షా వ్యవస్థపై విద్యార్థుల్లో తిరిగి విశ్వాసం నెలకొల్పాలంటే, లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో లేదా స్వతంత్ర ఉన్నతస్థాయి దర్యాప్తు సంస్థ ద్వారా సమగ్ర విచారణ జరిపి, లీకేజీ కుట్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల న్యాయమైన ఆందోళనలను అణచివేయకుండా,వారితో చర్చలు జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతిగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపడుతున్న ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలకు నల్లగొండ జిల్లా న్యాయవాదులు తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తూ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం తమ స్వరాన్ని వినిపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కట్టా అనంతరెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి, బ్రహ్మాచారి, భువనగిరి రవి, నర్సాజి, నాగిరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, కిషోర్ కుమార్,పందుల సైదులు, అన్నపూసల ఐలేష్,పజ్జూరి స్వామి గౌడ్, శేఖర్, ఎన్.రాములు,సంద యాదయ్య, ఆవుల ప్రేమ సుందర్, దున్న లింగస్వామి, బరిగల సైదులు, బి.వెంకటేశ్వర్లు, కే.విజయ్ కుమార్,వెంకట్ ముదిరాజ్, కే.శంకర్ ముదిరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో ఎస్ఎఫ్ఐ నిరసన

### నీట్ విద్యార్థుల చావులకు బాధ్యతవహిస్తూ కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని మోదీ లు రాజీనామా చేయాలి

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నల్లగొండ బ్యూరో, జులై 21 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం ముందు నిరసన, నిర్వహించారు. ఈ సందర్భంగా ? ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీ, ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని ఆత్మహత్య చేసుకున్న నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలనే డిమాండ్లతో ఢిల్లీలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీ చార్జ్ పిరికిపందల చర్యని ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. నీట్ క్వశ్చన్ పేపర్ లీకేజీ, నీట్ విద్యార్థుల చావులకు బాధ్యతవహిస్తూ కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 22 రోజులుగా జంతర్ మంతర్ వద్ద విద్యార్థి సంఘాలు, సామాజిక వేత్తలు శాంతియుతంగా నిరసనకు దిగితే ఎలాంటి చర్చలు జరపని కేంద్రం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తే మాత్రం పోలీసులు, పారామిలటరీ దళాలతో అణచివేయడం దారుణమని వారు మండి పడ్డారు. ఇంతటి అలజడికి కారణమైన మోడీ తన పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని. అలాంటి హక్కును కాలరాయడం బీజేపీకి కొత్తేమీ కాదని వారు అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి పనులు చేపడితే దేశ యువత రాజ్యాంగ పద్ధతిలోనే ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని తక్షణమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మారుపాక కిరణ్, నవదీప్ ,చంటి,చారి, మనోజ్, వరుణ్, అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## దేశ రాజకీయాలను శాసించే శక్తి యువతరంలో నే ఉంది

### ఆక్రోషం పెరిగిపోయి ఉద్యమాల వైపు పరుగులు

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ బ్యూరో, జులై 21 (వార్తా వేదిక సూర్య )

దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి యువత ఆక్రోసానికి గురై ఉద్యమాల వైపు సాగుతున్నారని, నిన్న ఢిల్లీలో జరిగిన నిరసన ప్రదర్శ నే నిదర్శనమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ రాజకీయాలను శాసించే శక్తి యువతరం చేతిలో మాత్రమే ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యువతను కాక్రోచ్లు అంటూ వ్యంగంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ ఏర్పడిన సీజేపీ నీట్ పేపర్ లీకేజీ కు కారకులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్మంతర్ వద్ద చలో పార్లమెంట్ ముట్టడిలో వేలాదిమంది యువత పాల్గొనడం దేశంలో యువత తిరుగుబాటుకు సిద్ధమైనట్లేనని అన్నారు. రాజకీయాల్లో గతంలో నైతిక విలువలు ఉండేవని నేటి రాజకీయాల్లో అవి విస్మరించి పాలన సాగిస్తున్నారని అన్నారు. గతంలో రైల్వే మంత్రిగా ఉన్న లాల్ బహుదూర్ శాస్త్రి రైలు ప్రమాదానికి గురైతే వెంటనే రాజీనామా చేశారని. బిజెపి ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రి పేపర్ లీకేజీకి రాజీనామా చేయాలని దేశవ్యాపిత ఆందోళన సాగుతున్న ని సిగ్గుగా రాజనామ చేయకపోవడం విడ్డూరకరమన్నారు. యువశక్తిని పోలీసులతో అణగ తొక్కలని చూస్తే శ్రీలంక తరహా ఉద్యమం తప్పదని అన్నారు.




దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి బిజెపి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎన్నికల ముందు యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర మాట్లాడుతూ.. ఉద్యోగ పోటీ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నీట్ పేపర్ లీకుకు ప్రధాన బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరుగు ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు అన్నమల్ల నవీన్, కార్యదర్శి యషబోయిన మల్లేశం, గడ్డం నవీన్,బండారు శంకర్, జూలూరు వెంకటాచారి, దశరథ, బాబి తదితరులు పాల్గొన్నారు.



## ఖాసీంపేటలో ఘనంగా బేతెస్థ మినిస్ట్రీస్ 19 వ వార్షికోత్సవం

నల్లగొండ బ్యూరో, జులై 21 (వార్తా వేదిక సూర్య )

స్థానిక ఖాసీంపేట 4 వ వార్డు సూర్యాపేట లో బేతెస్థ మినిస్ట్రీస్ 19 వ వార్షికోత్సవం బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ ( హెప్సిబా ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు పాస్టర్ డా. అబ్రాహాము జార్జి వెన్నామి - కేరళ పాల్గొని దేవుని వాక్యాన్ని బోధించగా పాస్టర్ వై. యేసురత్నం నల్గొండ తర్జుమా చేశారు. అనంతరం పాస్టర్ వెయ్యి మంది భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాస్టర్స్ కు శాలువా మెమోంటో తో సత్కరించారు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా మాట్లాడుతూ..ఎన్నో శ్రమల మధ్యలో అన్నో అద్భుతాలు చేసి దేవుడు ఈ 19 సంవత్సరాలు కాపాడిన యేసు క్రీస్తు దేవాది దేవునికి కృతజ్ఞతలు తెలియపర్చుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు బిషప్ గద్దం డేవిడ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా జలగం జేమ్స్, రెవ. ఏర్పుల క్రీస్థోఫర్, పాస్టర్ యం. రూబెన్, టి. కిరణ్ బాబు, పాస్టర్ కొండేటి లాజర్, యం. క్రీస్థోఫర్,పాతకోటి దేవదానం, స్థల దాతలు పాస్టర్ సిరపంగి జార్జి, సిరపంగి ప్రకాశం బోనగిరి స్టిఫెన్, కొమ్ము హోసన్నా తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘాల ఐక్యతకు కృషి చేయాలి

నల్లగొండ బ్యూరో, జులై 21 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ జిల్లా కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కేతేపల్లి మండల కేంద్రంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ.. గౌడ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ప్రతి గౌడ కుటుంబం జేఏసీలో సభ్యత్వం తీసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. తాటి చెట్లపై పని చేస్తూ ప్రమాదాలకు గురైన గౌడ కుటుంబాల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుపై కూడా చర్చించారు.

సమావేశంలో తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాలకూరి యాదయ్య గౌడ్, కేతేపల్లి మాజీ ఎంపీటీసీ రాచకొండ యాదగిరి గౌడ్, జేఏసీ జిల్లా కార్యదర్శి నిమ్మల కృష్ణమూర్తి గౌడ్, మాందాస్ వెంకటయ్య గౌడ్, బెజవాడ వెంకన్న గౌడ్, రాచకొండ కృష్ణయ్య గౌడ్, అయితగోని వెంకట్ గౌడ్, టంగుటూరి శీను, టంగుటూరి బుచ్చయ్య, నక్కల లింగయ్య, రామలింగం, బుచ్చయ్య, జానయ్య, లచ్చయ్య, చంద్రయ్య, నాగయ్య, రమేష్, వెంకన్న, లింగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో సర్ పై బి ఎల్ ఏ లతో సమీక్ష సమావేశం

నల్లగొండ బ్యూరో, జులై 21 (వార్తా వేదిక సూర్య )



చిట్యాల మండలం, మున్సిపాలిటీకి సంబందించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ - సర్ కార్యక్రమం పై బూత్ లెవెల్ ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, నకిరేకల్ నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్ శ్రీ మువ్వా విజయ్ బాబు, ఈ ఆర్ ఓ లెవల్ కోఆర్డినేటర్ శ్రీ చామల శ్రీనివాస్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఎల్.ఏ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని నాయకులు బి.ఎల్.ఏ లకు దిశానిర్దేశం చేశారు.

## గుడిపల్లిలో ఘనంగా వనమోత్సవం

### సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి

దేవరకొండ జూలై 2 ( వార్త వేదిక సూర్య):-

గుడిపల్లి మండల కేంద్ర స్థానిక సర్పంచ్ కూనరెడ్డి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు, మొక్కలు నాటి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. పెరుగుతున్న కాలుష్యం చెట్ల నరికివేత వాతావరణ మార్పులు తీరమవుతున్నాయని పేర్కొన్నార

ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ విజయ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి సీనయ్య వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ ఫీల్డ్ అసిస్టెంట్ అనిత మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలదే

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూలై 21 (వార్త వేదిక సూర్య):-

దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటం కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు (బూత్ లెవెల్ ఏజెంట్స్ ), పార్టీ కార్యకర్తలందరి బాధ్యత అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు


ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సార్ ) ప్రక్రియలో ఒక్క అర్హులైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా పనిచేయాలని ఆయన సూచించారు.

ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, అర్హులైన వ్యక్తి ఓటు జాబితాలో పేరు లేకపోతే ఎన్నికల్లో ఓటు వేయలేకపోవడంతో పాటు, భవిష్యత్తులో ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు

అందువల్ల ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బీఎల్ఏ, కార్యకర్త తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, అర్హులైన ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన చోట కొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలు జరిగేలా ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు

అలాగే బీఎల్‌వోలు ( బి ఎల్ ఓ లు)తో సమన్వయం చేసుకుంటూ సార్ ప్రక్రియను విజయవంతం చేయాలని, ముఖ్యంగా యువత, మహిళలు, వృద్ధులు, గిరిజనులు, దూర ప్రాంత ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 63
బుధవారం
22, జూలై 2026



మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్

## అంగడిపేట నుండి పీఏ పెళ్లి మోడల్ స్కూల్ వరకు సొంత ఖర్చులతో మట్టి పోయించిన డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

దేవరకొండ జూలై 21 (వార్త వేదిక సూర్య ):-
అంగడిపేట నుండి దుగ్యాల మోడల్ స్కూల్ వరకు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు -ప్రజలు, ఉద్యోగస్తులు, ఆర్టీసీ సిబ్బంది, వాహనదారులు విజ్ఞప్తి మేరకు 85 ట్రాక్టర్లు మొరం మట్టిని సొంత డబ్బులతో పోయించిన సూర్య హాస్పిటల్ ఎండి. డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి పి. ఏ.పల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి.

అంగడిపేట నుండి దుగ్యాల మోడల్ స్కూల్ వరకు రోడ్డు గుంతల మయం కావడం వలన ప్రజలు, ఉద్యోగస్తులు, ఆర్టీసీ సిబ్బంది,పాఠశాల విద్యార్థులు,వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నామని సూర్య హాస్పిటల్ ఎండి.డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి,పిఏపల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి లకు తెలపడంతో వారు వెంటనే స్పందించి ట్రాక్టర్లుతో మొరం మట్టిని పోయించి డోజర్ ట్రాక్టర్ తో గుంతలను పూడిపించడం జరిగింది, వాహనదారులు బాటసారులు గుంతలు పూడ్చడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు గుంతలు కావడంతో ప్రమాదాలు,ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను అప్రమతంగా చేయాలని, ప్రజారహణకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేయించినట్లు వారు తెలిపారు, మండలంలో ఉన్నటువంటి రహదారి రోడ్లకు పూర్తిస్థాయి మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు, అంచనాలు పంపించినట్లు తెలిపారు త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మండలంలో ఉన్నటువంటి అన్ని రహదారులకు శాశ్వత మరమ్మతులను చేపట్టనున్నట్లు తెలిపారు

## పెద్దాపురంలో మానవత్వం చాటుకున్న దీ=హా సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్

నాంపల్లి జూలై 21(వార్త వేదిక సూర్య)
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన కోరె అంజయ్య ఇటీవల మృతి చెందడంతో, ఆ విషయం తెలుసుకున్న దీ=హా పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ స్పందించారు. అంజయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి అండగా 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు.

గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ సతీమణి అనసూర్య, ఉప సర్పంచ్ బక్క రాంబాబు, మరియు 5వ వార్డు మెంబర్ పల్లె యాదయ్య గార్ల చేతుల మీదుగా ఈ బియ్యాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంజయ్య కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వనపర్తిలో 10 ప్రాథమిక పాఠశాలలు మూత

వనపర్తి జులై 21 ( వార్తా వేదిక సూర్య ) :
వనపర్తి జిల్లాలో 10 ప్రాథమిక పాఠశాలలు మూతపడి ఉన్నాయని గిరిజన సంఘం నాయకులు ఆరోపించారు. వనపర్తి జిల్లా కార్యదర్శి బాల్య నాయక్ మాట్లాడుతూ.. చాలా తండాల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు లేవని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని అన్నారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో కూడా నాణ్యమైన విద్య, భోజనం లేదని చెప్పారు. తండాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న హైస్కూల్స్ తెలుగు టీచర్స్ సమగ్ర(ఇంటిగ్రేటెడ్)

కొల్లాపూర్ జులై 20 ( వార్తా వేదిక సూర్య ) :
చిన్నంబావి,వీపనగండ్ల,పానగల్,పెబ్బేర్,శ్రీరంగాపూర్ మండలాల పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్స్(గ్రాహా) తెలుగు ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం--సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 3 రోజుల ఇంటిగ్రేటెడ్ శిక్షణ రెండోవ దశ వాళ్ళకు రెండోవ రోజు గ్రాహా(దీశీఎం) వనపర్తిలో జరుగుతుంది.ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు మెరుగుపరచడానికి ఈ శిక్షణ జరుగుతుంది.కోర్స్ డైరెక్టర్ డా.వి.భానుచందర్,సుధాకరా చారి,జయంత్ రెడ్డి,నం సింహ స్వామి,రాజారెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరుగుతుంది.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: పగిడ్యాల్ బోరు కృష్ణయ్య

మహబూబ్‌నగర్, జూలై 21 (వార్తా వేదిక సూర్య):
నీట్ పరీక్షలో అవకతవకలపై ప్రశ్నిస్తూ పర్యావరణవేత్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమాన్ని అణిచివేయడాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ వ్యతిరేకించాలని ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య అన్నారు. నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీలు, అవినీతి ఆరోపణలతో దేశ పరీక్షా విధానంలోని లోపాలు బహిర్గతమయ్యాయని, దీని కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాలపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం పాటించడం సమంజసం కాదని ప్రశ్నించారు.పరీక్షల మాఫియా కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, దేశవ్యాప్తంగా నిర్వహించే వైద్య ప్రవేశ పరీక్షల విధానాన్ని వికేంద్రీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఈ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని పగిడ్యాల్ బోరు కృష్ణయ్య కోరారు.

## అంతర్రాష్ట్ర నేరస్థుడు అరెస్ట్.. చోరీ ఆటో స్వాధీనం

మహబూబ్‌నగర్, జూలై 21 (వార్తా వేదిక సూర్య):
మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీసులు అంతర్రాష్ట్ర నేరస్థుడు బోయిని శ్రీకాంత్ (24)ను అరెస్ట్ చేసి చోరీకి గురైన ఆటోతో పాటు ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 16 ఆస్తి నేరాల కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఎస్ఐ శివనాగేశ్వర్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, కానిస్టేబుళ్లు అశోక్, కూర్మూర్తి, ఐటీ కోర్ సిబ్బంది ప్రవీణ్‌లను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ అభినందించారు. వాహనదారులు తమ వాహనాలను సురక్షితంగా పార్క్ చేసి భద్రతా పరికరాలు వినియోగించాలని పోలీసులు సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి చర్యలు తీసుకోవాలి..

నాగర్ కర్నూల్ జులై 21 ( వార్తా వేదిక సూర్య ):



నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సమీక్ష లో పాల్గొన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం, జాతీయ రహదారులపై భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయడం, సుప్రీంకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలను ప్రతి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా రాష్ట్ర రోడ్లు, రవాణా మరియు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జిల్లాల కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు (ఎస్పీలు), రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,పాల్గొన్నారు.

సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాలను ప్రతి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా గతంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల వివరాలను, ప్రమాదాలకు ప్రధాన కారణాలను, అధిక ప్రమాద ప్రాంతాలు జరుగుతున్న ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) పైన సమీక్షించారు. ప్రమాదాలు ఎక్కువగా ఎక్కడ, ఏ కారణాలతో జరుగుతున్నాయనే అంశాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పనిచేస్తున్న జిల్లా రోడ్డు భద్రత కమిటీ మరింత పటిష్టంగా పనిచేసేలా చూడాలని, ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలపై సమీక్ష చేపట్టాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని, రోడ్ల మరమ్మతులు, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, డివైడర్లు, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ వంటి భద్రతా చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు సూచించిన అన్ని మార్గదర్శకాలను జిల్లాలో కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.

ఇందులో భాగంగా జిల్లా అధికారులతో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, జిల్లాలోని జాతీయ రహదారుల పరిస్థితి, ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలు, హైవేలపై ఉన్న ధాబాలు, హోటళ్ల అనుమతులు, రహదారి భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాలు, హెచ్చరిక బోర్డులు, అంబులెన్స్ సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ ప్రతినెలా సమీక్ష సమావేశం నిర్వహించి, క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతకు సంబంధించిన సుప్రీంకోర్టు ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడికి సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఈ వీడియో కాన్ఫరెన్స్లోఅదనపు కలెక్టర్ రెవిన్యూ చెన్నయ్య, ఆర్టీవో ఇమ్రాన్ అహ్మద్, ఇతర రవాణా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడిఫైడ్ సైలెన్సర్లు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు...

### ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు -- డీఎస్ స్పీ వెంకటేశ్వర్లు హెచ్చరిక..

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 21(వార్త వేదిక సూర్య ):
జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణం నందు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు సిబ్బంది మంగళవారం మాడిఫైడ్ సైలెన్సర్లపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించుకుని అధిక శబ్దంతో వాహనాలు నడుపుతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపై చర్యలు చేపట్టారు. అలాగే మైనర్లు వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. వీరందరినీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి డీఎస్ స్పీ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డీఎస్ స్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మోడిఫైడ్ సైలెన్సర్ల వల్ల శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, ఇటువంటి వాహనాలను నడిపేవారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. వాహనాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను 100% పూర్తి చేయాలి: ఎమ్మెల్యే జీఎంఆర్




మహాబుబ్ నగర్ బ్యూరో, జూలై 21 (వార్తా వేదిక సూర్య):
దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిన్నచింతకుంట, కౌకుంట్ల, దేవరకద్ర మండలాల బీఎల్ఏలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) ఎస్ఐఆర్ (సర్ ) ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 శాతం ఎస్ఐఆర్ పూర్తి చేసిన బూత్‌ల బీఎల్ఏలను ఎమ్మెల్యే సన్మానించారు.

సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఏ తమ బూత్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని, ముఖ్యంగా షిఫ్టెడ్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధికారిక గడువు ఆగస్టు 3 వరకు ఉన్నప్పటికీ, జూలై 25నే లక్ష్యంగా పెట్టుకుని ప్రతి బూత్‌లో ఎస్ఐఆర్ పూర్తి చేయాలని కోరారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అనంతరం రాజకీయ అంశాలపై స్పందించిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్న ఆశలు నెరవేరవని వ్యాఖ్యానించారు. ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్రలో 50 వేల మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14కి 14 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే జీఎంఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర మంత్రి హోదా...





మహబూబ్‌నగర్, జూలై 21 (వార్తా వేదిక సూర్య):
తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి (మినిస్టర్ అఫ్ స్టేట్ ) హోదాను కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వం జి .ఓ .ఆర్టీ .నెంబర్ .1064 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ విప్‌లుగా కొనసాగుతున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి, చింతకుంట విజయ రమణ రావు, వేముల వీరేశం కి ఈ హోదా వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.ప్రభుత్వ విప్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర మంత్రి హోదా లభించడం పట్ల మహబూబ్‌నగర్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఉత్తర్వుల ప్రకారం స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్‌లోని ఆర్టికల్--18 మేరకు రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అధికారిక ప్రోటోకాల్‌లు, మర్యాదలు ఆయనకు వర్తించనున్నాయి.ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, శాసనసభలో ప్రభుత్వ తరపున సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి సేవలకు గుర్తింపుగానే ప్రభుత్వం ఈ హోదాను కల్పించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి: నవాబుపేట ఎంపీడీవో...

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 21 (వార్త వేదిక సూర్య ):
భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నవాబుపేట ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంతర్గత రహదారికి ఇరువైపులా కలుపు మొక్కలను తొలగించి కొత్త మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా అడవుల విస్తీర్ణం పెరిగి పర్యావరణ సమతుల్యత నెలకొంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అధికారులు నాటిన మొక్కలను పరిశీలించి సంరక్షణ చర్యలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బద్రునాయక్, ఏపీవో జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## లయన్స్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ

నాగర్ కర్నూల్ జులై 21 ( వార్తా వేదిక సూర్య ) :
నాగర్‌కర్నూల్ జిల్లాలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం దేశి ఇటిక్యాల గ్రామంలోని గ్రామ వాస్తవ్యులు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డి.అమరేందర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ అందజేశారు.ఈ సేవాఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ గవర్నర్ లయన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.అమరేందర్ రెడ్డి తన జన్మదిన వేడుక సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, షార్పనర్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఈ పాఠశాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి, కోశాధికారి ప్రేమ్ కుమార్ రెడ్డి,మాజీ అధ్యక్షులు దొడ్ల ఈశ్వర్ రెడ్డి,వెంకట రాజ, రాజవర్ధన్ రెడ్డి, పోల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయిని మంజుల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కార్యవర్గాన్ని, హాజరైన సభ్యులను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## కొల్లాపూర్ టూ గోవా

### ఆర్టీసీ ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు
### - రానుపోను చార్జీ కేవలం ?3000 మాత్రమే
### - ఈ నెల 26న కొల్లాపూర్ నుండి ప్రారంభం
### - ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### ఆర్టీసీ డిఎం మల్లేషయ్య వెల్లడి.

కొల్లాపూర్( వార్తా వేదిక సూర్య )
కొల్లాపూర్ పరిసర ప్రాంత ప్రజలు, పర్యాటకులకు తెలంగాణ ఆర్టీసి తీపి కబురు అందించింది. కొల్లాపూర్ డిపో నుండి ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గోవాకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ మల్లేషయ్య తెలిపారు.

?కొల్లాపూర్ నుండి బయలుదేరు సమయం తేదీ 26.07.2026 ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు కొల్లాపూర్ బస్టాండ్ నుండి ప్రారంభమై, మరుసటి రోజు ఉదయం 6:00 గంటలకు గోవా చేరుకుంటుంది.

?తిరుగు ప్రయాణం తేదీ 28.07.2026 సాయంత్రం 6:00 గంటలకు గోవా నుండి బయలుదేరి, తేదీ 29.07.2026 ఉదయం 6:00 గంటలకు తిరిగి కొల్లాపూర్ చేరుకుంటుంది.

?టికెట్ ధర ఈ ప్రత్యేక బస్సులో రాను-పోను కలిపి ఒక్కొక్కరికి రూ. 3,000/- లుగా ధర నిర్ణయించారు.

?సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక బస్సు సర్వీసును కొల్లాపూర్ డిపో పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు, యువత, పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ మల్లేషయ్య విజ్ఞప్తి చేశారు.

## లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం: ఏపీ మిథున్ రెడ్డి..

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 21(వార్త వేదిక సూర్య ):
జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం ముందు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మహబూబ్ నగర్ జిల్లా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పేర్కొన్నారు.

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీ ఘటనపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరారు.

నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని అన్నారు.

అలాగే, పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీకేజీ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించి వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేయాలని కోరారు. దేశ యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును హరించే చర్యలు దేశానికి మంచివి కావని, కేంద్ర ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలను వీడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఏపీ మిథున్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే...

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 21 (వార్తా వేదిక సూర్య):
జడ్చర్ల పట్టణంలోని క్లబ్ రోడ్డులో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవాల్లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లులు, కోలాటాలు, పోతురాజుల నృత్యాలను తిలకించి నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎర్ర శేఖర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను అందరూ భేదాభిప్రాయాలకు అతీతంగా సోదరభావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సకల శుభాలు కలగాలని, రాష్ట్రంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని దేశం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

బోనాల సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పండుగ సందర్భంగా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసి భక్తుల రద్దీని క్రమబద్ధీకరించారు. భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 63 బుధవారం జులై 22, 2026




# ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి మండలం జులై 21 వార్త వేదిక సూర్య**

భువనగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో భువనగిరి నుండి టేకులసోమారం వయా నమాత్‌పల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నమాత్‌పల్లి గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని అన్నారు గ్రామస్తులు మాట్లాడుతూ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే కుంభం కు ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. వలిగొంగ మండలం టేకులసోమారం ప్రభుత్వ పాఠశాలను



సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభంతో విద్యార్థులు సకాలంలో పాఠశాలకు చేరుకునే అవకాశం కలిగిందని, గ్రామ ప్రజలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




స్వయంగా ఆర్టీసీ బస్సును నడిపి ప్రారంభోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భువనగిరి నుండి టేకులసోమారం వరకు బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మమేకమయ్యారు. నూతన బస్సు సర్వీసు ద్వారా మార్గమధ్యంలోని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు మరియు ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సకాలంలో రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు. ఆర్టీసీ డి ఎమ్ సురేష్,ఉపాధ్యాయులు, మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి కొండ పై వర్ష పాశు పత వరుణ యాగం





**యాదగిరిగుట్ట జులై 21 (వార్త వేదిక సూర్య) :** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి అనుబంధ ఆలయమైన శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో వర్ష పాశుపత వరుణ యాగము ఆలయ పూజారులు నిర్వహించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నుంచి పాడి, పంటలకు కొరత లేకుండా పకృతి సస్యశ్యామలంగా తులతూగాలని ఆకాంక్షిస్తూ పూజలు చేపట్టారు. ఆలయంలో ఉదయం పండితుల వేద మంత్రపఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ మండపారాధనలు, కలశస్థాపన, ఋష్యశృంగ విగ్రహస్థాపన, జపములు, పారాయణములు, అగ్నిప్రతిష్ఠ, పూర్వాంగ విదులు తదితర పూజలు నిర్వహించడమైనది. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆదేశాల మేరకు అనావృష్టిని అధిగమించేందుకు, సమృద్ధిగా వర్షాలు కురిసేందుకు ఆలయంలో వరుణ యాగము ప్రారంభించడమైనది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి భవాని శంకర్ (ఐఏఎస్), మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష లీకేజీ బాధ్యులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామ చేయాలి

**మోత్కూరు, జూలై 21 ( వార్త వేదిక సూర్య):**




నీట్ పరీక్ష లీకేజీ బాధ్యులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ తన పదవికి వెంటనే రాజీనామ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఈ నీట్ పరీక్ష ను నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ పరీక్షల్లో అవినీతి, ప్రశ్నపత్రాలల్లో లీకేజీలు నియమాకాల్లో అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాలు సోమవారం న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన కారులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని సిపిఎం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పరీక్షల్లో జరుగుతున్న అవినీతి, ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల లక్షలాది మంది విద్యార్థులు నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేసి బాద్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరీక్షలో నష్టపోయిన బాధితులందరికీ కేంద్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ల లో ఫ్లెక్సీలను తొలగించాలి



**మోత్కూరు, జూలై 21 ( వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న డివైడర్లలో మున్సిపాలిటీ అధికారులు ఫ్లెక్సీలు తొలగించి చెట్లు నాటాలని జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు నేటికీ తొలగించక పోవడంతో అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాల రాకపోకలు సరిగా కనిపించడం లేదన్నారు.. ఫ్లెక్సీలతో వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డివైడర్లలో చెట్లు నాటి పచ్చదనం పరిశుభ్రతకు కేంద్రంగా మోత్కూరు మున్సిపాలిటీనిఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. వర్షాకాలం వచ్చినా నేటికీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు డివైడర్లలో చెట్లు నాటాలనే ఆలోచన రాకపోవడం శోచనీయమన్నారు. డివైడర్లలో చెట్లు నాటితే కళ్ళకు కనువిందు కలుగుతుందని, కాలుష్యం కొంత మేరకైనా తగ్గుతుందని, తద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## అనాజిపురంలో రోడ్డు ప్రమాదం

**మోత్కూరు, జూలై 21 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం అనాజిపురం గ్రామ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్సర్ బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. దాచారం గ్రామానికి చెందిన అండెం రవీందర్ రెడ్డి (65), అండెం నిర్మల (60) పల్సర్ బైక్‌పై మోత్కూరు వైపు వస్తున్నారు. అనాజిపురం గ్రామం దాటి పత్తి మిల్లు సమీపానికి చేరుకోగానే వారి ముందు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం ఒక్కసారిగా కుడివైపు తిరిగింది. దీంతో బైక్‌ను అదుపు చేయలేక వారు వాహనాన్ని ఢీకొని రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో రవీందర్ రెడ్డి, నిర్మల ఇద్దరూ త్రీవంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే బాధితుల బంధువులకు సమాచారం అందించి, వారిని మోత్కూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో అండెం నిర్మల చేతికి తీవ్ర గాయం కావడంతో చేయి విరిగినట్లు వైద్యులు తెలిపారు. రవీందర్ రెడ్డికి నడుము భాగంలో గాయాలైనట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రీసర్వే ప్రాజెక్టును పారదర్శకంగా అమలు చేయాలి

**- అదనపు కలెక్టర్ వెంక రెడ్డి**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ) జూన్ 21 వార్తా వేదిక సూర్య**

రీసర్వే ప్రాజెక్టును పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తెలిపారు.

మంగళవారం మినీ మీటింగ్ హల్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారి అధ్యక్షతన, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి జయమ్మ, రెవిన్యూ డివిజనల్ అధికారుల సమక్షంలో రీసర్వే ప్రాజెక్టుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన రీసర్వే ప్రాజెక్టును సమర్థవంతంగా, పారదర్శకంగా, నిర్ణీత కాలపట్టిక ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రతి దశను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన కార్యాచరణపై విస్తృతంగా చర్చించి, సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు అందజేశారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు (సర్వే ఌ భూ రికార్డులు) సుజాత , మండల సర్వేయర్ శ్రీ దేవా రీసర్వే ప్రాజెక్టు లక్ష్యాలు, అవసరం,



ప్రాముఖ్యత, అమలు విధానం, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ), సంబంధిత ఫారాలు, నిబంధనలు, చట్టంలోని సెక్షన్లు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాలోని తహసీల్దారులు, మండల సర్వేయర్లకు సవివరంగా అవగాహన కల్పించారు. రీసర్వే ప్రక్రియ అమలులో పాటించాల్సిన విధివిధానాలు, భూ రికార్డుల ఖచ్చితత్వం, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు చర్చించారు. సమావేశంలో అధికారులు తమ సందేహాలను వ్యక్తం చేయగా, వాటికి సహాయ సంచాలకులు (సర్వే ఌ భూ రికార్డులు), మండల సర్వేయర్ సమగ్ర వివరణ అందించారుఈ సమావేశం లో మండలం తహసీల్దారులు, మండల సర్వేయర్లు, సంబంధిత రెవెన్యూ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# పనకబండలో సీసీ రోడ్లు ప్రారంభం



**మోత్కూరు, జూలై 21 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్ల పనులను మంగళవారం పంచాయతీ కార్యదర్శి ఆలివేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని ధర్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కారు పోతుల ముత్యాలు, వార్డు సభ్యులు ఓర్సు పూజిత, బట్టు మత్స్యగిరి, వల్లందాస్ కీర్తన,స్థానిక కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి రామనర్సయ్య,బత్తిని శేఖర్, ఓసు శ్రీను,బత్తిని తిరుమలేష్, చంద్రయ్య మహేష్ తదితరు పాల్గొన్నారు..

## పాలడుగు చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



**మోత్కూరు, జూలై 21 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు చేనేత సహకార సంఘం అధ్యక్షులు పసునూరి ప్రభాకర్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇప్పటి వరకు సిపిఎంలో కొనసాగిన ప్రభాకర్ సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి తన వంతు నిరంతరం సహకారం అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు సర్పంచ్ అంతటి భగవంత్ మాజీ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు అంతటి నర్సయ్య, మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్లా నాందేవ్, పిఏసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభాకర్ కు సిపిఎం కు సంబంధం లేదు. ఇటీవల పాలడుగు చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎన్నికైన పసునూరి ప్రభాకర్ కు సిపిఎంతో ఏలాంటి సంబంధం లేదని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభాకర్ సిపిఎం లో కొనసాగినట్లు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాన్ని ఆయన త్రీవంగా ఖండించారు.

# పారదర్శక ఓటరు జాబితాతోనే ప్రజాస్వామ్య బలోపేతం

**- నూరు శాతం ఓటరు మ్యాపింగ్ పూర్తి చేయాలి**
**- మోటకొండూరు 'సర్' సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**
**- టార్గెట్ పూర్తి చేసిన బీఎల్‌ఏలకు రూ. 5,000 నగదు బహుమతి**



**మోటకొండూరు, జూలై 21 (వార్త వేదిక సూర్య):-**

పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాలతోనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మోటకొండూరు మండలంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలను, బూత్ లెవల్ ఏజెంట్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. 'సర్' కార్యక్రమం పార్టీకి అత్యంత కీలకమైనదని స్పష్టం చేశారు. ప్రతి బీఎల్ఏ తమ పరిధిలోని బూత్‌ల వారీగా ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కొత్తగా ఓటు హక్కుకు అర్హులైన వారి పేర్లు నమోదు చేయడం, చనిపోయిన మరియు రెండు చోట్ల ఉన్న ఓటర్ల పేర్లను తొలగించడం, తప్పులను సరిదిద్దడం లాంటి ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులలు గ్రామ శాఖ నాయకులతో సమన్వయం చేసుకుంటూ వంద శాతం ఓటరు ధృవీకరణ పూర్తి చేసి, ప్రతి అర్హుడైన ఓటరుకు న్యాయం జరిగేలా చూడాలని పిలుపునిచ్చారు.

**బీఎల్‌ఏలకు రూ. 5,000 నగదు బహుమతి.....**

ఇదే వేదికపై, తమ బూత్ పరిధిలో 100 శాతం ఓటరు మ్యాపింగ్ విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవల్ ఏజెంట్లను బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా అభినందించారు. వారికి ప్రోత్సాహకంగా తన సొంత ఖర్చులతో ఒక్కొక్కరికి రూ. 5,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు, గ్రామశాఖ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ రోడ్డు ప్రారంభమైన రాకపోకలు

**మోత్కూరు, జూలై 21 (వార్త వేదిక సూర్య):**



మోత్కూరు మున్సిపల్ పరిధిలోని మినీ ట్యాంక్ బండ్. (చెరువుకట్ట) పై వాహనాల రాకపోకలు మంగళవారం ఉదయం నుంచి తిరిగి ప్రారంభమయ్యాయి. గత 15 రోజులుగా మరమ్మతు పనుల కారణంగా నిలిచిపోయిన రాకపోకలు పునరుద్ధరించడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. గత ఏడాది వర్షాకాలంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడటంతో చెరువు కట్ట మధ్యభాగం తీవ్రంగా దెబ్బతింది. అప్పట్లో అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అయితే శాశ్వత పరిష్కారం కోసం ఇటీవల దెబ్బతిన్న ప్రాంతాన్ని పూర్తిగా తొలగించి, పటిష్టమైన నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనుల నేపథ్యంలో గత 15 రోజులుగా తిరుమలగిరి తొర్రూర్ వైపు వెళ్లే వాహనాలను అనాజీపురం మీదుగా మళ్లించారు. దీంతో ప్రయాణికులు అదనపు దూరం ప్రయాణించాల్సి రావడంతో కొంత ఇబ్బంది ఎదుర్కొన్నారు. సోమవారం నాటికి మొరం వేసే పనులు పూర్తికావడంతో చెరువు కట్టపై రాకపోకలకు అధికారులు అనుమతి ఇచ్చారు. మంగళవారం ఉదయం నుంచి తిరుమలగిరి,తొర్రూరు వైపు వెళ్లే వాహనాలతో పాటు తొర్రూరునుండి హైదరాబాద్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు కూడా యథావిధిగా చెరువు కట్ట మీదుగా ప్రయాణం ప్రారంభించాయి. సాధారణ రాకపోకలు పునరుద్ధరించడంతో స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**